

చామనపల్లిలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు ఎల్లాగౌడ్, తదితరులు



నగునూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు భద్రయ్య, తదితరులు

# గంగులను గెలిపించాలి

- కరీంనగర్ రూరల్ మండలంలో బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటా ప్రచారం



దుర్శేడ్‌లో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు సుంకిశాల సంపత్‌రావు, తదితరులు

కరీంనగర్ రూరల్, నవంబర్ 25: కరీంనగర్‌రూరల్ మండలం బొమ్మకల్ పంచాయతీ పరిధిలోని మధురా నగర్‌లో శనివారం బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్‌కు మద్దతుగా పార్టీ నాయకుడు కాల్వ అశోక్ ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అంశాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. నగునూర్‌లో బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు తొంటి లక్ష్మయ్య ఆధ్వర్యంలో బూత్ కమిటీ సభ్యులు ఇంటింటా ప్రచారం చేశారు. ఎంపీటీసీ సాయిల వినయ్‌సాగర్, అంకమల్ల శ్రీనివాస్, బోనగిరి హన్మంతు, అన్నెమల్ల కోటేశ్వర్, వరి భద్రయ్య, కస్తూరి రాంరెడ్డి, రాజు, నెక్ పాషా, కొత్తకొండ మధుకర్, కొత్తకొండ రాజేశం, సాయిల మహేందర్, బత్తిని దిలీప్‌గౌడ్, బత్తిని రాజా గౌడ్, వరి శంకరయ్య పాల్గొన్నారు. తీగలగుట్టపల్లిలో కాశెట్టి శ్రీనివాస్, రాజయ్య, శ్రీనివాస్, కొమ్ము భూమయ్య, చల్లోజి రాజు, చామనపల్లిలో బోగొండ ఐలయ్య, చలమయ్య, వెంకటేశ్వర్లు, నర్సింగ్, తిప్పర్తి విజయ్, అజయ్, తాళ్లపల్లి ఎల్లాగౌడ్, సాయి కృష్ణ, బండారి లింగయ్య, గర్వంద శ్రీనివాస్ ప్రచారం చేశారు. దుబ్బపల్లిలో పబ్బతి రంగారెడ్డి, లింగంపల్లి రాజు, ఎలబోతారంలో చల్ల లింగారెడ్డి, వొల్లాల సుదర్శన్‌రెడ్డి, గౌతం రెడ్డి, సంజీవరెడ్డి, బుచ్చల కొమురయ్య, అశోక్, లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు నేరెళ్ల శ్రీనివాస్, దుర్శేడ్ గ్రామాధ్యక్షుడు శ్రీరామోజు తిరుపతి, రవీందర్, నాయకులు సుంకిశాల సంపత్‌రావు, తోట తిరుపతి, రాజ్‌కమల్, వేణుమాధవరావు, మహేశ్, చామనపల్లిలో ఎంపీపీ తిప్పర్తి లక్షయ్య, బోగొండ ఐలయ్య, చెర్లభూత్కూర్‌లో బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు కూర శ్యాంసుందర్‌రెడ్డి, ఎంపీటీసీ బుర్ర తిరుపతి గౌడ్, అంజయ్య, మాసగోని రమేశ్, బలరామ్, ప్రవీణ్‌రెడ్డి, మహేశ్, గాజుల హరికృష్ణ, పొలగాని గట్టయ్య, కరుణాకర్, విష్ణు, శ్రీనివాస్, సాయికృష్ణ, పుట్ట రాజు, మహేశ్, బోగ రాజ్‌కుమార్, తాడిచెర్ల రాజు, గోపాల్‌పూర్‌లో తోట వేణు, బెజ్జంకి అంజయ్య, ముస్కు మల్లారెడ్డి, ఎర్రం రమేశ్, శ్రీనివాస్, తోట రమేశ్, కొండయ్య, రమేశ్, చేగుర్తిలో నేరెళ్ల అశోక్, చామనపల్లి అరుణ, రాజయ్య, గాండ్ల కొమురయ్య, ఆంజయ్య, లక్ష్మీనారాయణ, జూబ్లీనగర్‌లో రుద్ర రాము, మునీరెడ్డి, వెంకటేశ్వర్లు, చంద్రయ్య, కుమార్, రమేశ్ పాల్గొన్నారు.

# పోలింగ్ సమరానికి ఈవీఎంలు సిద్ధం

- పూర్తయిన కమిషనింగ్ ప్రక్రియ
- తిరిగి స్ట్రాంగ్ రూములకు చేర్చిన యంత్రాంగం
- 29న కేంద్రాలకు తరలింపు
- సామగ్రి, సిబ్బంది కోసం వాహనాల ఏర్పాటు



ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న డీఈవో పమేలా సత్పతి (ఫైల్)

కలెక్టరేట్, నవంబర్ 25: రాష్ట్ర శాసనసభకు జరుగబోయే ఎన్నికల గడువు సమీపిస్తుండగా, జిల్లాలో పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల యంత్రాంగం అవసరమైన సౌకర్యాల కల్పన పూర్తి చేసింది. ఇప్పటికే పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు ముగియగా, పోలింగ్ నిర్వహణలో ముఖ్య భూమిక పోషించే ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియ రెండు రోజుల పాటు జరిగింది. బ్యాలెట్ యూనిట్లను తిరిగి పంపిణీ కేంద్రాల్లోని స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచారు. బరిలో నిలిచిన అభ్యర్థుల పేర్లు, ఫొటోలు, గుర్తులతో ముద్రితమైన బ్యాలెట్ పేపర్లను బ్యాలెట్ యూనిట్‌పై అతికించే ప్రక్రియ బుధవారం ఉదయం ప్రారంభం కాగా, రెండు రోజుల పాటు రాత్రింబవళ్లు కష్టపడి ఎట్టకేలకు పూర్తి చేశారు. ఈ ప్రక్రియనంతా జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి దగ్గరుండి పరిశీలించారు. అలాగే 1500 స్లిప్పులు వచ్చే తెల్ల కాగితం బెండల్స్ కూడా వీవీ ప్యాట్లకు ఏర్పాటు చేసినట్లు ఎన్నికల అధికారులు పేర్కొంటున్నారు. ఈ మొత్తం ప్రక్రియను ఈవీఎం కమిషనింగ్‌గా పిలుస్తుంటారు. కాగా వీవీ ప్యాట్‌లో ఓటరు అనుకున్న అభ్యర్థికే వేసిన ఓటు పడ్డదా? లేదా? చూసుకునేందుకు వీలుగా వీవీ ప్యాట్లపై అభ్యర్థి పేరు, గుర్తుతో కూడిన చీటి ముద్రితమై వస్తుంది. ఇది ఓటరుకు ఏడు సెకన్ల పాటు కనిపిస్తుంది. ఈ రెండు కంట్రోల్ యూనిట్ ద్వారా మాత్రమే పనిచేస్తాయి. సీయూ, బీయూను కలిపి ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ అని పిలుస్తుండగా, ఈసారి ఈరెండింటికీ తోడు అదనంగా మరో బీయూ కూడా జిల్లాలోని పలు అసెంబ్లీ సెగ్మెంట్లలో జతకానున్నాయి. కరీంనగర్‌లో 27 మంది, హుజూరాబాద్‌లో 22 మంది అభ్యర్థులు రంగంలో నిలవగా, ఈరెండు చోట్ల అదనపు బ్యాలెట్ యూనిట్లు ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు సంబంధించి బీయూలు కూడా సర్దుబాటు చేసినట్లు ఎన్నికల అధికారులు పేర్కొంటున్నారు. వీటిని కూడా పరిశీలించి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సీల్ చేసినట్లు వెల్లడిస్తున్నారు. జిల్లాలోని నాలుగు అసెంబ్లీ సెగ్మెంట్లలో 1,338 పోలింగ్ కేం ద్రాలుండగా, వీటిలో ఓటరు ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా 2807 బ్యాలెట్ యూనిట్లు, 2222 కంట్రోల్ యూనిట్లు, 2187 వీవీ ప్యాట్లు వినియోగించనున్నారు. కరీంనగర్ అసెంబ్లీ పరిధిలోని 390 పోలింగ్ స్టేషన్లలో 975 బ్యాలెట్ యూనిట్లు, 487 కంట్రోల్ యూనిట్లు, 546 వీవీ ప్యాట్లు సిద్ధం చేసినట్లు చెప్పారు. అలాగే చొప్పదండి సెగ్మెంట్‌లో 408 బీయూలు, 408 సీయూలు, 457 వీవీప్యాట్లు, మానకొండూ ర్ నియోజకవర్గానికి సంబంధించి 316 పీఎస్‌లకు, హు జూరాబాద్‌లో ఏర్పాటు చేసిన 305 పీఎస్‌లకు అవసరమైన బీయూ లు, సీయూలు, వీవీ ప్యాట్లు పూర్తి స్థాయిలో కమిషనింగ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి స్పష్టం చేశారు. వీటిని ఈనెల 29న పంపిణీ కేంద్రాల నుంచి ఎన్నికల సిబ్బందికి అప్పగించి, వారికి కేటాయించిన పోలింగ్ స్టేషన్లకు తరలించనున్నారు. ఇందుకోసం అవసరమైన వాహనాలు కూడా సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలకు 333 బస్సుల ను కేటాయించారు. కాంట్రాక్టు క్యారేజీ, విద్యా సంస్థల బస్సులను ఎన్నికల విధుల కోసం వినియోగిస్తుండగా, కరీంనగర్‌కు 89, చొప్పదండికి 61, మానకొండూర్‌కు 104, హుజూరాబాద్‌కు 79 ఏర్పాటు చేశారు. ఈవాహనాలు కూడా ఈనెల 29 ఉదయమే ఆయా నియోజకవర్గాల్లోని పంపిణీ కేంద్రాలకు చేరుకునేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు వెల్లడించారు.

## రెనే దవాఖానలో ఈహెచ్‌ఎస్ వైద్యసేవలు



డాక్టర్ బంగారి స్వామికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న టీఎస్‌టీయూ బాధ్యులు

విద్యానగర్, నవంబర్ 25: నగరంలోని రెనే దవాఖానకు ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ అనుమతి లభించిన సందర్భంగా టీఎస్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందూరి రాజిరెడ్డి శనివారం దవాఖాన చైర్మన్ డాక్టర్ బంగారి స్వామిని కలిసి అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ బంగారి స్వామి మాట్లాడుతూ, రెనే దవాఖానకు ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ ద్వారా చికిత్స చేయడానికి తెలంగాణ ప్రభుత్వం నుంచి అనుమతి రావడంతో ఉమ్మడి జిల్లాతో పాటు సమీప జిల్లాల ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. అనంతరం వివిధ మండలాల టీఎస్‌టీయూ బాధ్యులు, జిల్లా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ బంగారు స్వామిని కలిసి అభినందనలు తెలిపి సన్మానించారు. టీఎస్‌టీయూ రాష్ట్ర బాధ్యులు బండ నరసింహారెడ్డి, పాలోజి రవీందర్, కాలువ లక్ష్మణ్, ఆర్ సీతారాం రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కే సత్యనారాయణ, అన్నాడి లక్ష్మి రెడ్డి, మక్సుద్ అహ్మద్, పెద్దపెల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలమ దాసరి రవి, కరీంనగర్ జిల్లా ఆర్థిక కార్యదర్శి కటకం అశోక్, కుమార్, దేశ రఘుకుమార్, సురేందర్ రెడ్డి, మురళి నారాయణరెడ్డి, వేణు కాంతయ్య, వెంకటరమణ, విద్యాసాగర్, శ్రీనివాస్, నరేశ్, కృష్ణారెడ్డి, గోపాల్, శోభన్ బాబు పాల్గొన్నారు.

## మైనార్టీల సంక్షేమానికి కేసీఆర్ కృషి

కలెక్టరేట్, నవంబర్ 25: రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని మైనార్టీస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సర్దార్ ఇందర్‌జిత్ పేర్కొన్నారు. శనివారం నగరంలోని కోతిరాంపూర్‌లో గల ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నగర మైనార్టీల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు రక్షణ లభిస్తోందని స్పష్టం చేశారు. ఇన్నిరోజులు కాంగ్రెస్ మైనార్టీలను ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకున్నదని విమర్శించారు. యాభై ఏళ్ల పాలనలో నిమ్న వర్గాల అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నట్లుగా ఉందని, సీఎం కేసీఆర్ పాలనలో తొమ్మిదిన్నరేళ్లలోనే అన్ని రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదిగారని తేల్చి చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 119 మైనార్టీ విద్యా సంస్థలను ఏకకాలంలో ప్రారంభించిందని గుర్తు చేశారు. మైనార్టీల అభివృద్ధే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఢిల్లీలో ఉండే నాయకులు కావాలో, గల్లీల్లో ప్రజల వెంట ఉండే నాయకులు కావాలో తేల్చుకునే సమయం ఆసన్నమైందన్నారు. మైనార్టీలంతా ఏకతాటిపైకొచ్చి బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం పాటు పడాలని, కరీంనగర్‌లో గంగుల కమలాకర్ విజయానికి బాటలు వేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు హర్మిందర్ సింగ్, జోగిందర్, ఇసాన్ సింగ్, మహ్మద్ అబ్బాస్, రాజ్‌మహ్మద్, కైరుద్దీన్, పాల్ ప్రసాద్, యేసుపాదం, తదితరులు పాల్గొన్నారు.

## ఖాదీ వస్త్రాల కొనుగోళ్లపై ప్రత్యేక తగ్గింపు

హౌసింగ్‌బోర్డుకాలనీ, నవంబర్ 25: జిల్లా కేంద్రంలోని కమాన్ నుంచి రూరల్ పోలీస్ స్టేషన్ రోడ్డులో గల మెట్‌పల్లి ఖాదీ గ్రామోద్యోగ్ ప్రతిష్టాన్ వారి ఖాదీ భవన్‌లో ఖాదీ వస్త్రాలు ఈ నెల 30 వరకు 40% ప్రత్యేక తగ్గింపు ధరకు విక్రయిస్తున్నట్లు సంస్థ చైర్మన్ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, ఖాదీ భవన్ మేనేజర్ వీ బిక్షపతి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ప్రతి ఒక్కరూ ఖాదీ వస్త్రాలను ధరించి నేత కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరారు.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

కమాన్‌చౌరస్తా, నవంబర్ 25: నగరంలోని తెలంగాణ చౌక్‌లో స్థానిక అల్ఫోర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో శనివారం ఫ్లాష్ మాబ్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వీ నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా విలువైనదని, ప్రగతికి సూచిక అన్నారు. ఇందుకోసం 18 సంవత్సరాలు నిండి, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని సూచించారు. ఈ నెల 30న నిర్వహించే శాసనసభ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకుని, ఓటింగ్ శాతాన్ని పెంచాలన్నారు. ఇందులో భాగంగా, సుమారు 250 మంది విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో హాజరై, నృత్యాలు చేశారు.




మాట్లాడుతున్న అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్‌రెడ్డి